# మహనీయుల అడుగు జాడల్లో నడుద్దాం..

**మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్**

**ఐడిఓసిలో అమరుల సంస్మరణ దినోత్సవం**

**గాంధి చిత్రపటం వద్ద నివాళి**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 30 ప్రభాతవార్త** : దేశంకోసం ప్రాణాలను అర్పించి అమరులైన వారి సేవలు మరిచిపోలేనివని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అమరుల స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతో మంది ప్రాణాలర్పించారని, వారి స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30న అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. జనవరి 30వ తేదీ అమరవీరుల దినోత్సవంతో పాటు, దేశంకోసం ప్రాణాలర్పించిన మహాత్మాగాంధి వర్ధంతిని సైతం నిర్వహించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. దేశంకోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కృషిచేసిన మహనీయుల అడుగుజాడల్లో నడవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, ఐఅండ్‌పిఆర్ ఏడి యు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధరూర్ ఎంపీపీ అవిశ్వాస తీర్మానం పై కోర్టు స్టే..



**ధరూర్ జనవరి 30 ప్రభాతవార్త:** ధరూర్ ఎంపీపీపై ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానం సమావేశాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని హైకోర్టు స్టే ఇచ్చింది. ఈ మేరకు సంబంధిత పత్రాలను మంగళవారం ఎంపీపీ నజుమున్నీషా బేగం గద్వాల ఆర్డీవో చంద్రకళ కు అందజేశారు. ధరూర్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డితో పాటు బిఆర్ఎస్ ఎంపీటీసీలతో కలిసి ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ గత డిసెంబర్ నెలలో గద్వాల ఆర్డీవోకు దరఖాస్తు చేశారు. ఈ మేరకు ఈ నెల 31న అవిశ్వాస తీర్మానం పై సమావేశం నిర్వహించేందుకు అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో ఎంపీపీ నజుమున్నీషా బేగం హైకోర్టును ఆశ్రయించారు. ధరూర్ మండలంలో మొత్తం 14 మంది ఎంపీటీసీలకు గాను 8 బిఆర్ఎస్, 6 స్థానాలు బిజెపి గెలుపొందారు. పారుచర్ల ప్రాదేశిక స్థానం నుంచి బిఆర్ఎస్ పార్టీని గెలుపొందిన నజుమున్నీశా బేగం ఎంపీపీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీంపురం ఎంపీటీసీ మృతి చెందగా గూడెం దొడ్డి, ఎంపీటీసీ ని అనర్హులుగా ప్రకటించారు. దీంతో మొత్తం 12 ఎంపీపీ సభ్యులు ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ నజుమున్నిసా బేగం పై బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు అవిశ్వాసం పెట్టాలని గద్వాల్ ఆర్డిఓ, జెడ్పీసీఈఓకు నోటీసులు అందించారు. దీంతో ధరూర్ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారంటూ నిబంధనల ప్రకారం మెజార్టీ ఎంపీటీసీలు తనకు మద్దతుగా ఉన్నారని ఆమె హైకోర్టుకు విన్నవించారు. ఈ మేరకు అవిశ్వాస తీర్మన సమావేశాన్ని నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ నెల 31న ధరూర్ ఎంపీపీ పై అవిశ్వాసం తీర్మానం రద్దు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఎంపీపీ వెంట కాంగ్రెస్ నాయకులు రాజారెడ్డి, జాకీర్, బండ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి ఉన్నారు.



మక్తల్ మీదుగా కొడంగల్ వరకు 7నియోజకవర్గాలు..25 రోజులు పాలమూరు ప్రగతి కోసం..పునర్జీవం కోసం...న్యాయయాత్రకు శ్రీకారం చుట్టనున్నారను సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి. ప్రతి రోజు 20కిలోమీటర్లు నియోజకవర్గానికి మూడు రోజులు చొప్పన యాత్ర కొనసాగనున్నది. ముగింపు యాత్ర సభ కొడంగల్‌లో నిర్వహించేందుకు పెద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ముగింపు సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్నట్లు సమాచారం. యువత, రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులతో చల్లా మాట్లాడుతూ సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు సాగనున్నారు. పాలమూరును ఆదర్శంగా, ప్రగతిలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా యాత్ర కొనసాగనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

*- మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త*

మహబూబ్‌నగర్ వార్త




నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పాలమూరు న్యాయ యాత్ర..

- నేడు మక్తల్ నియోజకవర్గం కృష్ణ నుంచి శ్రీకారం..
- ప్రారంభించనున్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి దామోదర రాజనర్సింహ
- 7 నియోజకవర్గాలు.. 25 రోజులు కొనసాగనున్న యాత్ర

## పునర్జీవం కోసం.. ప్రగతి కోసం..




**జోడో యాత్ర స్ఫూర్తితో..** దేశంలో పెద్ద ఎత్తున రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర ఒక మైలురాయిగా చెప్పవచ్చు. పాలమూరును అభివృద్ధి పథంలో నడిపించేందుకు జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయ యాత్ర పేరుతో బుధవారం నుంచి యాత్రకు శ్రీకారం చుడుతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కార్యచరణ రూపొందిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం 10గంటలకు మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ గ్రామంలోని క్షీర లింగేశ్వర స్వామి మఠం నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి దామోదర రాజనరసింహ సమక్షంలో చల్లా వంశీచంద్‌రెడ్డి తొలిఅడుగు వేసి పాలమూరు న్యాయ యాత్రను ప్రారంభిస్తారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లోని 7అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా దాదాపు ప్రతి నియోజకవర్గంలో 3రోజుల చొప్పన దాదాపు 25రోజుల పాటు పాదయాత్ర సాగుతుంది.

**యాత్ర షెడ్యూల్ ఇలా..**

మక్తల్ నుంచి ప్రారంభం నారాయణపేట
4వతే దీ నుంచి 6 దేవరకద్ర
8నుంచి10 షాద్‌నగర్
11నుంచి 13జడ్చర్ల
15నుంచి 17మహబూబ్‌నగర్ 19నుంచి 21 వరకు కొడంగల్ ముగింపు..

మక్తల్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కాంగ్రెస్ నాయకులు, వేలాది మంది కార్యకర్తలు ప్రజల మధ్య పాదయాత్ర ప్రారంభిస్తారు. నేడు ప్రారంభమైన యాత్ర ఒక్కో నియోజకవర్గంలో మూడు రోజుల చొప్పున సాగనున్నది. ఇలా మక్తల్ నుంచి నారాయణపేట, దేవరకద్ర, షాద్‌నగంలో, జడ్చర్ల, మహబూబ్‌నరగ్ మీదుగా కొడంగల్‌లో యాత్ర ముగియనున్నది. అయితే కొడంగల్‌లో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి అనంతరం పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిసింది. ముగింపు పాదయాత్రకు పెద్ద ఎత్తు సభ ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్నట్లు సమాచారం.

**సమస్యలు తెలుసుకుంటూ..సూచనలు స్వీకరిస్తూ..**

యాత్రలో భాగంగా ఇన్నేండ్లు, సాగునీరు, విద్యా, వైద్యం ఉపాధి ఇలా అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురైన పాలమూరు జిల్లాను సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఆదర్శ జిల్లాగా రూపొందించుకోవాలనే లక్ష్యంతో న్యాయం యాత్ర ముందుకు సాగనున్నది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి రోజు ఉదయం 10కిలో మీటర్లు తిరిగి సాయంత్రం 10కిలోమీటర్ల పాటు చల్లా వంశీ పాదయాత్ర సాగిస్తారు. గ్రామ గ్రామ రైతులు మహిళలు, యవత, కార్మికులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల వారిని ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ యాత్రం సాగనున్నది. మధ్యాహ్న భోజనం విరామం తర్వాత వివిధ కులసంఘాలు, విద్యార్థి, యువజన,కార్మిక కర్షక ప్రజా సంఘాలతో చల్లా సమావేశం కానున్నారు. పాలమూరు ప్రగతి - మిగతా4లో..

# విద్యలో నంబర్ వన్ చేయడమే లక్ష్యం..!

**అక్షరాస్యత 100 శాతం సాధించాలి**

**రానున్న 40 రోజులు కష్టపడి చదవండి**

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి**

**పదో తరగతి కీలకం కలెక్టర్ జి. రవినాయక్**

**డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ పంపిణీ**

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జనవరి30 ప్రభాతవార్త:** విద్యలో మహబూబ్‌నగర్ జిల్లాను మొదటి స్థానంలో ఉంచడమే తమ లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఐడిఓసిలో జిల్లా కలెక్టర్ జి.రవినాయక్‌తో కలిసి ఆయన పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే విద్యాయాత్ర పేరుతో రూపొందించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద పిల్లలకు సైతం నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ విధానంలో పాఠాలు బోధించడం వల్ల విద్యార్థుల స్మృతిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, జిల్లా అధికారులు అందరి సహకారంతో మొదలు పెట్టిన ఈ కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం 8,9తరగతులు చదివే విద్యార్థులకు కూడా డిజిటల్ స్టడీ మెటీరియల్ ఇచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు. పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నాణ్యమైన విద్యకై ఇటీవల కాలంలో ప్రభుత్వం సైతం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నదని అన్నారు. కరోనా సందర్భంగా అనేక ప్రైవేట్ సంస్థలు ఆన్‌లైన్ ద్వారా విద్యనందించాయని, అయితే వేలకు వేలరూపాయలు చెల్లించి ఆన్‌లైన్ విద్యను పొందలేని విద్యార్థులకు డిజిటల్ విద్యను ఉచితంగా అందించాలన్న ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని, సిఎస్‌ఆర్ కింద మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సుమారు 2200 మందికి స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రభుత్వ విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, మహబూబ్‌నగర్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా, స్కిల్ డెవలప్‌మెంట్ హబ్‌గా తయారు చేయాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైందని, అందువలన విద్యార్థులు రానున్న 40 రోజులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చదువు ద్వారానే ప్రపంచాన్ని మార్చవచ్చన్న నెల్సన్ మండేలా సూక్తిని ఆయన



విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్



సమావేశానికి హాజరైన విద్యార్థులు, అధికారులు

విద్యార్థులకు తెలియజేస్తూ పదవ తరగతిలో పదికి పది జిపిఎ సాధించేలా కృషి చేయాలని, జిల్లాలో 100 శాతం అక్షరాస్యత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, అంతే కాక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ లేదా యూనివర్సిటీని తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని, ఐటి కారిడార్‌లో ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేలా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛంద రసంస్థలు, అధికారులు విద్యలో అనేక కొత్త కొత్త విషయాలు తీసుకొస్తున్నప్పటికి వివిధ కారణాల వల్ల ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వెనుకబడి ఉంటున్నారని అన్నారు. అలాంటి వారికోసం ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు సహకారాన్ని అందించడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని గుర్తించి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైనఅనంతర విద్యపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి నియోజకవర్గంలోని 2200 మంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ అందజేయడం సంతోషమన్నారు.స్టడీ మెటీరియల్‌ను బోధించడం వల్ల వారి మస్తిష్కంలో అలాగే ఉండిపోతుందని తెలిపారు. రానున్న రెండు నెలల కాలం పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సంపాదించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ మాట్లాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, సమాచారశాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, యునైటెడ్ వేస్ అకాడమి సీఈఓ భూషణ్, శేఖర్, రష్మి, 5 మంత్రా అకాడమి సీఈఓ కిరణ్, ధన్‌రాజ్, ఏఎంఓ బాలుయాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం హెలిప్యాడ్ ప్రాంతం పరిశీలన : జిల్లా కలెక్టర్, ఎస్పీ



**నారాయణపేట ప్రతినిధి,జనవరి 30 ప్రభాతవార్త** : ఫిబ్రవరి 5న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారాయణపేట జిల్లా కోస్గి పర్యటన నేపథ్యం లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కోస్గి పట్టణ కేంద్రంలో హెలిప్యాడ్ ప్రాంతాన్ని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణపేట, నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్, వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ,లింగ్యానాయక్‌లతో కలిసి పరిశీలించారు. సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌కు కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కాగా అంతకు ముందు కొడంగల్‌లోని సీఎం (ఎమ్మెల్యే) క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ కలెక్టర్, జిల్లా ఎస్పీ ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలో చేపట్టే వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ చర్చించారు. ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటనలో భాగంగా వెంకటేశ్వరస్వామి దేవస్థానదర్శనం హెలిప్యాడ్,పార్కింగ్ రాఘవేంద్రగార్డెన్‌లో ఏర్పాట్లను పరిశీలించారు.ఈపర్యటనలో ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,తాండూరు ఆర్డీఓశ్రీనివాసరావు, డిఆర్‌డిఓలు గోపాల్‌నాయక్, పిడికృష్ణన్,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ ఇతర శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన మార్గంలో పయనిద్దాం..

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 30 ప్రభాతవార్త** : గాంధీజీ చూపిన మార్గంలో మనందరం పయనిద్దామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మహాత్మాగాంధి వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని గడియారం చౌరస్తా వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధి ఆశయాలను కాపాడుతూ ముందుకు సాగుదామని అన్నారు. ఆయుధం లేకుండా శాంతితోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని తెలిపారు. స్వాతంత్రం అంటే ప్రతి వ్యక్తి చట్ట ప్రకారం తనకు నచ్చిన పద్ధతుల్లో సంతోషంగా, స్వేచ్ఛగా జీవించడమే అని పేర్కొన్నారు. అధికారం ఉంది కదా అని నియంతృత్వ పోకడలతో ప్రజలపై జులుం ప్రదర్శిస్తే, నాటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేశారని తెలిపారు. అనేక దేశాల్లో గాంధి జయంతి వర్ధంతిని జరుపుకోవడమే కాదు గాంధీజీ చూపిన అహింసా మార్గంలో నడుస్తున్నాయని ఆయన చెప్పారు. పది సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఓటుద్వారా వారికి స్వేచ్ఛను తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, మాజీ అధ్యక్షురాలు బెక్కరి అనిత, జిల్లాకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, సిజె బెనహర్, లింగంనాయక్, లక్ష్మణ్‌యాదవ్, రామచంద్రయ్య, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్, ఐఎన్‌టియుసి రాములు యాదవ్, ప్రవీణ్ కుమార్, జగదీష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



గాంధి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

# ఈ పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించాలి..

**కాలుష్యం వ్యర్థాల వల్ల హాని కలగొద్దు**

**మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్**

**ఐడిఓసిలో కాలుష్య నియంత్రణ మండలి సమావేశం**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 30 ప్రభాతవార్త** : పరిశ్రమల నుండి వెలువడే కాలుష్యం వల్ల తాగునీరు, వ్యవసాయ పంట పొలాలు, జంతువులు వంటి వాటికి హాని కలగకుండా ఎప్పటికప్పుడు నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కాలుష్య నియంత్రణ మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల కారణంగా వెలువడే కాలుష్యాన్ని నివారించేందుకుగాను ప్రతినెల 12వ తేదీ జిల్లాస్థాయి కమిటి జడ్చర్ల సమీపంలో పోలిపల్లి సెజ్‌లో ఉన్న పరిశ్రమలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీన కమిటీ - మిగతా2లో..

# బడ్జెట్ సమావేశంలో సాధారణ అంశాల ప్రస్తావన...

**అధికారుల నిర్లక్ష్యంతో మున్సిపాలిటి ఆదాయానికి గండి పడుతుందన్న కౌన్సిలర్లు.....**

**పని చేయని స్వీపింగ్ మిషన్ కు ఒకేసారి డబ్బులను ఎలా చెల్లిస్తారు...**

**అగ్రిగోల్డ్ వెంచర్ అక్రమమైతే**

**హరితహారం కింద ఎందుకు చెట్లను నాటారు....**

**సమావేశానికి గై హాజరైన పట్టణ ప్రణాళిక అధికారులు ....**

**అక్రమ నల్లా కనెక్షన్లు, ఆస్థి పన్నుల బకాయిలపై ఎన్ని సార్లు అధికారులకు చెప్పిన పెడ చెవిన పెడుతున్నారు.. మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ రెండు రోజులు మొత్తం కెటాయించి మాట్లాడితేనే మున్సిపాలిటి సమస్యలు పరిష్కారం అవుతాయి... ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు .. కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30, ప్రభాతవార్త** : పట్టణంలోని మున్సిపాలిటి కార్యాలయంలో మంగళవారం మున్సిపల్‌చైర్మన్ గట్టు యాదవ్ అధ్యక్షతన , కమిషనర్ విక్రమ సింహారెడ్డి ఆధ్వర్యంలో 2023... 2024 ఆర్థిక సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024ఖ... 2025 ఆర్థిక సంవత్సరమునకు అంచనా బడ్జెట్ ఆమోదానికి బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం ప్రారంభం కాగా మున్సిపాలిటి అధికారి బడ్జెట్ అంశాలను పూర్తిగా చదివి వినిపించారు. ఈ సమావేశానికి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌లు హాజరయ్యారు. మొదటిసారి మున్సిపల్ సమావేశానికి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కౌన్సిలర్లు,సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారి బడ్జెట్‌లో రూపొందించిన అంశాలను అన్నింటిని చదివి వినిపించిన తరువాత బడ్జెట్‌పై ఏమైనా సందేహాలు ఉంటే చెప్పాలని కౌన్సిలర్లకు సూచించారు. రెండు మూడు అంశాలు మాత్రమే బడ్జెట్‌కు సంబంధించిన ప్రశ్నలు అడిగిన తరువాత మధ్యాహ్నం 12 గంటల నుండి 2.30 గంటల వరకు బడ్జెట్‌కు సంబంధించిన అంశాలను వదిలిపెట్టి సాదారణ అంశాలపై చర్చ జరిగింది.ఈసందర్భంగా కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ,నందిమల్లభువనేశ్వరి,పాకనాటికృష్ణయ్య, బండారు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్

కృష్ణ,సుమిత్ర,చీర్లసత్యం,సమద్,పుట్ట పాకుల మహేష్‌లు పలుసమస్యలను కలెక్టర్,ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు.పట్టణంలోని షాపింగ్ క్లాంపెక్స్‌లో నెలల తరబడి మున్సిపాలిటి కట్టాల్సిన కిరాయిలను కట్టకుండా ఉన్నారని అలాంటి వారిపై ఎందుకు చర్యలను తీసుకోవడం లేదని,మున్సిపాలిటికి రావాల్సిన ఆదాయమార్గాలను వసూలుచేయడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారుల పనితీరుపై అసహనాన్ని వ్యక్తం చేశారు. మున్సిపాలిటిలో విలీన గ్రామమైన నర్సింగాయపల్లి శివారులో గల అగ్రిగోల్డ్ వెంచర్‌లో పార్కు స్థలాన్ని చూపి ప్లాట్లను అమ్ముకున్న తరువాత తిరిగి పార్కుస్థలంలో ప్లాట్లుగా మార్చుకుని అమ్ముకుంటున్నారని గతంలో పలుమార్లు కమిషనర్ దృష్టికి తీసుకుని రావడం జరిగిందని వివరించగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహారెడ్డి మాట్లాడుతూ ఆ వెంచర్‌కు డిటిసిపి అనుమతి లేదని అక్రమవెంచర్ (ఇల్లీ గల్‌వెంచర్) అని వివరించబోయే సమయంలో కౌన్సిలర్ పాకనాటి కృష్ణయ్య మాట్లాడుతూ పార్కుస్థలం మున్సిపాలిటి పరిధిలోకి వస్తుందని అందరు వెళ్లి మున్సిపాలిటిపార్కు అనిబోర్డు పాతటం జరిగిందని, అక్కడ హరితహారం కింద మొక్కలను సైతం నాటడం జరిగిందని, అక్రమ వెంచర్ (ఇల్లీగల్ వెంచర్) అయితే హరితహార మొక్కలను ఎందుకు నాటారని ఆయన ప్రశ్నించారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ అటువంటి వెంచర్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలను తీసుకుంటామన్నారు. అనంతరం బడ్జెట్ అంశాలను కౌన్సిల్ సభ్యులందరు ఆమోదించారు.

**పనిచేయని స్వీపింగ్ మిషన్‌కు రూ 64లక్షలు ఒకేసారి ఎందుకు చెల్లించారు...**

పట్టణంలోని రోడ్లను శుభ్రం చేయడానికి ఎలాంటి టెండర్ లేకుండా కౌన్సిలర్ల అనుమతి తీర్మానం లేకుండా స్వీపింగ్ మిషన్‌ను రూ 64లక్షలతో ఎలా కొనుగోలు చేశారని అది కూడా సంస్థకు ఒకేసారి ఎలా పేమెంట్ చేస్తారని, స్వీపింగ్ మిషన్ తీసుకుని వచ్చి ప్రారంభించిన రోజే మిషన్ మెరాయించిందని అప్పటి నుండి ఆ మిషన్ ద్వారా ఎక్కడ రోడ్లను శుభ్రం చేసింది లేదు కాని దానిమీద డిజిల్ బిల్లు ఎలా అవుతుందని,తెచ్చిన కొన్ని రోజులకు ఎలా ఫైర్ యాక్సిడెంట్ అయ్యింది దాని రిపేరు కోసం డబ్బులను ఎందుకు ఖర్చుచేస్తున్నారని దానిని తిరిగిఇచ్చేసి పనికి వచ్చే వాహనాన్ని తీసుకుని రావాలని కౌన్సిలర్లు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ కలెక్టర్,ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు.అనంతరం కౌన్సిలర్ పుట్టపాకుల మహేష్‌మాట్లాడుతూ టఫ్‌ఐడిసి కింద గతంలోనిధులు మంజూరు అయ్యాయని అందులో జరుగుతున్న పనులను ఆపమని చెప్పారని కాంట్రాక్టర్లు చెబుతు న్నారని అందుకు సంబంధించిన జివో వస్తే ఇవ్వాలని అధికారులను అడిగితే ఏమి అనడం లేదని ఏమైనా జివో ఉంటే ఇవ్వాలని కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే ,కలెక్టర్

**అక్రమ నల్లా కనెక్షన్లు, ఆస్థి పన్నుల బకాయిలపై ఎన్ని సార్లు అధికారులకు చెప్పిన పెడ చెవిన పెడుతున్నారు.... మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్**

మున్సిపాలిటికి రూ 9 కోట్లు ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నా కేవలం మూడున్నర నాలుగు కోట్లు మాత్రమే వస్తుందని మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అధికారుల తీరుపై మండిపడ్డారు. అనుమతి లేని నల్లా కనెక్షన్లు మున్సిపాలిటి పరిధిలో 8వేల పై చిలుకు ఉన్నాయని, అంతస్థుల మీద అంతస్థులు బయటకు కనిపిస్తున్నా రికార్డుల్లో మాత్రం గ్రౌండ్, మొదటి అంతస్థులు ఉన్నట్లు ఉన్నాయని, ఇప్పటి వరకు సెట్ బ్యాక్ లేకుండా నిర్మించిన యజమానులపై ఎలాంటి చర్యలను తీసుకున్నారని, ఇలా మున్సిపాలిటికి వచ్చే ప్రతి ఆదాయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చినా పెడ చెవిన పెడుతున్నారని ఎక్కడ ఆదాయం అక్కడే ఆగిపోతే మున్సిపాలిటిలో అభివృద్ధి ఎలా జరుగుతుందని తీవ్రంగా మండిపడ్డారు.



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

**రెండు రోజులు మొత్తం కెటాయించి మాట్లాడితేనే మున్సిపాలిటి సమస్యలు పరిష్కారం అవుతాయి... ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

బడ్జెట్ సమావేశంలో విన్న సమస్యలను ఒక గంట రెండు గంటలు కూర్చుని మాట్లాడితే పరిష్కారం కావని రెండు రోజులు కూర్చుని మాట్లాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సంబంధిత అధికారులతో కూర్చుని కలెక్టర్ సమయం తీసుకుని త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని పూర్తి స్థాయిలో సమస్యలను పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.ప్రజలతో ఎన్నుకోబడి ప్రజా సమస్యల పరిష్కారానికై పాటుపడే కౌన్సిలర్లు తీర్మానించిన ప్రతి సమస్యపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులకు కౌన్సిలర్ల మధ్య సమన్వయ లోపం రాకుండా చూసుకుని అధికారులు వారి వారి విధి విధానాలను విస్మరించకుండా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ పరంగా మున్సిపాలిటికి ఆదాయాన్ని ఇచ్చే పన్నులు ఇతర వాటిపై అధికారులు దృష్టి సారించాలని అధికారులు వారి విధులను ఎందుకు విస్మరిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మున్సిపల్ సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులను జారి చేయాలని ఇకపై జరిగే ప్రతి మున్సిపాలిటి సమావేశానికి అందరు అధికారులు తప్పకుండా హాజరయ్యేలా చర్యలను తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లందరు వ్యతిరేకించే పనులపై సమస్యలపై కౌన్సిలర్లందరు మూకుమ్మడిగా తీర్మానాలు తయారు చేసి వాటిని అమలు చేయాలని, స్వీపింగ్ మిషన్ కొన్న సమయంలో - మిగతా4లో..

## కాంగ్రెస్ నేత కేఎస్ఆర్ ఉదారత్వం

-సొంత ఖర్చుతో గోప్లాపూర్ గ్రామ రోడ్లు బాగు చేయించిన కేఎస్ఆర్



గోప్లాపూర్ వద్ద గుంతలమయమైన రోడ్డులో కంకరతో పూడ్చివేయిస్తున్న దృశ్యం

**భూత్పూర్, జనవరి 30, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ మూడో వార్డు గోప్లాపూర్ రోడ్లు గుంతల మయంగా కాగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిగట్ల కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తన ఖర్చుతో గుంతల మయమైన రోడ్డును దగ్గరుండి చేయించారు. కాంగ్రెస్ నేత కేఎస్ఆర్ ఔదార్యాన్ని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు నర్సింహ్మారెడ్డి, దెందు లక్ష్మికాంత రెడ్డి, లాలూనాయక్, తమ్మన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



వాటర్ ట్యాంక్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**శ్రీరంగాపురం, జనవరి 30, ప్రభాతవార్త:** మండలంలో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మంగళవారం మండల పరిధిలోని తాటిపాముల గ్రామం ఆర్యనాయక్ తండాలో వాటర్ ట్యాంక్ భూమి పూజ, తాటిపాముల నుంచి మాలపల్లి వరకు కల్వర్టు పనులను, గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాన్ని పరిశీలించడం జరుగింది. ఈ కార్యక్రమం అనంతరం కంబాలపురం గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, తాటిపాముల సర్పంచ్ సత్యం యాదవ్, కంబాలాపురం సర్పంచ్ ఎద్దుల మంజుల రాజ వర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీహరి రాజు, శంకర్ నాయుడు, రాజు గౌడ్, బాలరాజు ,వెంకటయ్య, మద్దిలేటి, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రగతిలో ప్రజల సహకారం మరువలేనిది



ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న అధికారులు

**కొత్తకోట, జనవరి 30, ప్రభాతవార్త:** రాయన్ పేట గ్రామ ప్రగతికి వార్డు సభ్యులు, ఎంపిటిసి, పంచాయతీ కార్యదర్శి, ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కొత్త కోట మండలం రాయన్ పేట గ్రామ పంచాయతీ భవనంలో ఐదేళ్ల ప్రగతిని సమీక్షించారు. సిసి రోడ్లు, డ్రేన్లు, నూతన గ్రామపంచాయతీ భవనం, ఫంక్షన్ హాల్, పల్లె ప్రకృతి వనం, షెగ్రిగేషన్ షెడ్, క్రిమిటోరియాలాంటి దాదాపు 2 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. అనంతరం గ్రామస్తులుసర్పంచ్‌ను, వార్డు సభ్యులను, కోఆప్షన్ సభ్యులను సన్మానించారు.

## అభివృద్ధికి అందరు సహకరించాలి



**అలంపూరు జనవరి 30 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అందరి సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మంగళవారం మానవపాడు మండలం సర్వ సభ్య సమావేశం ఎంపీపీ అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉత్తమ అవార్డులు అందుకున్న ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే విజయుడు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్ అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి




**పెబ్బేరు, జనవరి 30, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా పెబ్బేరు పట్టణంలో నిర్వహిస్తున్న పిపిఎల్ 14 ఎడిషన్ కు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మంగళవారం పిపిఎల్ 14 ఆర్గనైజరులకు క్రికెట్ కిట్టు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్, భానుప్రకాశ్‌రెడ్డి గంధం రంజిత్, బీరం రాజశేఖర్ రెడ్డి, బుర్రమోని రాములు, శివ, ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెబ్బేరు, జనవరి 30, ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, కౌన్సిలర్ అక్కమ్మ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తాటిపాముల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపురం, జనవరి 30, ప్రభాతవార్త:** మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి తాటిపాముల గ్రామంలోని యూపీఎస్ పాఠశాలను సందర్శించి పెచ్చులూడుతున్న తరగతి గదులను పరిశీలించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి త్వరితగతిన నూతన తరగతి రూముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారిగా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల జల్లులతో ఘన స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్యేని శాలువా, పూల బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయం మేరకు దేశాన్ని కుష్టు వ్యాధి రహితంగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. మంగళవారం కుష్టు వ్యాధి నివారణ దినోత్సవ (నేషనల్ యాంటీ లెప్రసీ డే ) సందర్భంగా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతి పిత మహాత్మా గాంధీ ఆశయం మేరకు దేశాన్ని కుష్టు వ్యాధి రహితంగా తీర్చి దిద్దాలన్నారు. కుష్టు వ్యాధి గ్రస్థుల పట్ల వివక్ష చూపకూడదు అన్నారు. ఈ సందర్భంగా అధికారులంతా కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేసారు. కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా, పలువురు కుష్టువ్యాధితో బాధ పడుతున్న వారికీ పోషకాహార కిట్లను కలెక్టర్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతి రావు, డీఎంహెచ్‌వో జయచంద్ర, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఇతర అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

● అలంపూరు ఎమ్మెల్యే విజయుడు ● మునగాలలో గ్రామపంచాయతీ, షాదిఖాన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**ఇటిక్యాల జనవరి 20 ప్రభాతవార్త:** అలంపూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని విద్య, వైద్యం, రోడ్లు, సాగునీటి వంటి అభివృద్ధి పనులపై దృష్టి పెడతానని అలంపూరు ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మునగాల గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయితీ భవనం అలాగే స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద 5 లక్షల రూపా యలతో నిర్మించే షాదిఖాన భవన నిర్మాణానికి స్థానిక సర్పంచు కొప్పుల జయలక్ష్మితో కలిసి అలంపూరు ఎమ్మెల్యే విజయుడు భూమి పూజ చేశారు. గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి సంబంధించిన శంకుస్థపన శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం అలంపూరు ఎమ్మెల్యే విజయుడును, స్థానిక సర్పంచు కొప్పుల జయలక్ష్మి లక్ష్మీనారాయణ రెడ్డిలు ఘనంగా సన్మానించారు. అదే విధంగా మునగాల గ్రామ వార్డు మెంబర్లను హాజరైన ఆయా గ్రామాల సర్పంచులను స్థానిక సర్పంచు, ఎమ్మెల్యే శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, అనంతరెడ్డి, సల్వారెడ్డి, శేఖర్‌గౌడ్, బషీర్ మియా, భాస్కర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, వెంకటన్న, సర్పంచులు సుంకన్న, ఈదన్న, ఎంపీఓ భాస్కర్ యాదవ్ పంచా యితీరాజ్ ఏఈ పాండురంగారావు, పంచాయితీ కార్యదర్శి ప్రతాప్, నవాబ్ గ్రామ ఉపసర్పంచు మహిళా వార్డు మెంబర్లు వార్డు మెంబర్లు ఉన్నారు.

## గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం..!

● ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ● ఘనంగా మహాత్ముని వర్ధంతి వేడుకలు



గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగిద్దామని, జాతిపిత చూపిన మార్గంలో నడుద్దామని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని గాంధీ నగర్‌లో, వాసవీక్లబ్ భవన్‌లు, మార్కెట్ రోడ్డులో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాలకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో పాటుపలువురు ఆర్యవైశ్యబంధు మిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ గాంధీజీ స్వాతంత్ర సమరయోధులు అని, అహింస మార్గం ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలను చేసి ప్రజలను చైతన్యవంతులను చేసి శాంతియుతంగా తెల్లదొరలపై ఉద్యమాలను కొనసాగించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ముఖ్య పాత్ర పోషించారని ఆయన తెలిపారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని నిర్మించేందుకు యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, వెంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కల్వమనోహర్, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అశోక్, సంఘం నాయకులు వాస శేఖర్, గుబ్బ కిషన్, అప్పాయిపల్లి శ్రీనివాస్, కొండూర్ కృష్ణయ్య, సామల రమేష్, గుగ్గిళ్ల శంకర్, బచ్చు మనోహర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలి

● జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



ఉత్సవ కమిటీ సభ్యుల ప్రతిని అందజేస్తున్న ఎమ్మెల్యే

**ఊర్కొండ, జనవరి30, ప్రభాతవార్త:** ఊర్కొండపేట శ్రీ ఆభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి నిర్వహించే ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఉత్సవ కమిటీని ఎమ్మెల్యే సమక్షంలో మంగళవారం ఎంపిక చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులుగా చింతల మనోహర్‌రెడ్డి, నర్సిరెడ్డి, రమేష్ నాయక్, చుక్కాపురం అంజయ్యగౌడ్, మ్యాకల సువర్ణ, మొండేళ్ల అశోక్, పి.గోపాల్, వట్టం వెంకటయ్య, పోలెలక్ష్మమ్మ, గుండ్లపల్లి అలివేల, కొమ్ముగోని సంగప్పగౌడ్, కప్పెర చంద్రమ్మ, గుండెమోని మల్లేష్, దత్తాత్రేయ శర్మలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో అవినీతి లేని పాలన అందించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఊర్కొండ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్‌కు వినతి



**అలంపూరు జనవరి 30 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా 2023 అక్టోబర్ 16వ తేదిన వచ్చిన 19 జీవో రద్దు చేసి బీసీ కురుబ సామాజిక వర్గానికి చెందిన వారికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాశ్ డిమాండు చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండల ఎమ్మార్వో జ్యోతికి ఆ సంఘ నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ కురుబ సామాజిక వర్గానికి చెందిన విజయ్‌కుమార్ ఎస్సి మాదాసి కురువ మాదారి కురుమలమని అధికారులను తప్పుదోవ పట్టించడాని ఎస్సి సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లను పొంది ప్రయోజనం పొందాలని ఎస్సి కుల ధ్రువీకరణ పత్రాలు పొందాలనే కుట్ర చేసి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి జీవో 19 వచ్చేలా చేశారని ఆరోపించారు. 19 జీవోలో సరైన ఆధారాలు లేవని పేర్కొన్నారు. బీసీ కురుబలు మోసపూరితంగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు అడిగిన వారిపై చర్యలు తీసుకుని నిజమైన దళితులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సీనియర్ సామాజిక ఉద్యమ కారులు రేపల్లె లాజర్, తనగల కృష్ణకాంత్, రాకేశ్, బుచ్చన్న, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీ ప్రక్రియ వెంటనే చేపట్టాలి

**అలంపూరు జనవరి 30 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని టిపిస్టియూ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ మేరకు మంగళవారం అలంపూరు నియోజకవర్గ పరిధిలోని వడ్డేపల్లి, మానవపాడు, ఉండవల్లి అలంపూరు మండలాల్లో టిపిస్టియూ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. అందులోభాగంగా ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వడ్డేపల్లి ఎంఈఓ నరసింహ కోరారు. అనంతరం టీపీస్టియూ ఆధ్వర్యంలో డైరీని ఎంఈఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు రమేశ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు జీపీఎఫ్ , పెండింగు బిల్స్, ప్రమోషన్స్, బదిలీలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిస్టియూజిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, మురళీధర్ ఉన్నారు.

## ఎస్సైల బదిలీలు

**ఇటిక్యాల జనవరి30 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు మండలాలలో ఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న వారిని జోగులాంబ జోన్ డిఐజి బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. మండల పరిధిలోని ఇటిక్యాల ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్ బాబును మహబూబ్‌నగర్ విఆర్‌కు బదిలీ చేశారు. అలాగే కోదండపురం పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై కృష్ణదేవ్ నారాయణపేట జిల్లా విఆర్‌కు బదిలీ అయ్యారు. అలాగే జిల్లాలోని వివిధ మండలాల ఎస్ఐలు కూడా బదిలీ అయ్యారు. ఏవిధంగా కేటిదొడ్డిలో ఎస్సైగా పనిచేస్తున్న వెంకటేశ్ ఇటిక్యాల ఎస్ఐగాబదిలీ అయ్యారు. నర్వలో ఎస్సైగా పని చేస్తున్న కురుమయ్యను కోదండపురం ఎస్ఐగా బదిలీ అయ్యారు.

## జాతీయ స్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలలో మెరిసిన సరస్వతి పాఠశాల విద్యార్థులు

**ఇటిక్యాల జనవరి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సరస్వతి టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో రాణించారు. ఈ నెల 27వ తేదిన హైదరాబాదులో జరిగిన 3వ జాతీయ స్థాయి కుంగు ఫు, కరాటే పోటీలలో పాల్గొని బంగారు, వెండి పథకాలు సాధించారని పాంశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. క్రీడలలో బాలికల స్పారింగ్ విభాగంలో తొమ్మిదవ తరగతికి చెందిన నందిని విభాగంలో రేవంత్ రెడ్డి బంగారు పతకాన్ని సాధించారు. కట విభాగంలో 7వ తరగతికి చెందిన హేమంత్, 6వ తరగతికి చెందిన నిత్యప్రియ ప్రథమ బహుమతిని మరియు 6వ తరగతి విద్యార్థి వైష్ణవి ద్వితీయ బహుమతిని సాధించడం జరిగిందన్నారు. విద్యార్థి కట బంగారు పతకం సాధించిన 10వ తరగతి విద్యార్థి శివతేజ బంగారు పతాకం సాధించగా శ్రీ వర్షిత్ 8వ తరగతి బంగారు పతకం సింహ సాధన 8వ తరగతి బంగారు పతకం సాధించారని వివరించారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి టెక్నో పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు ఇలాంటిఫిజికల్ పోటీలలో విద్యార్థి ప్రతిభ కనపరచడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొంటే విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మధులిక రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, నందిని, ఉపాధ్యాయులు బృందం విద్యార్థులను అభినందించారు.






పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

## బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరిన కౌన్సిలర్లు

**కల్వకుర్తి, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు మెచ్చి కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో కల్వకుర్తి మున్సిపాలిటి తిమ్మరాశిపల్లిలోని 5వ వార్డు కౌన్సిలర్ నీరటి రవీందర్, ఇందిరనగర్ 20వ వార్డు కౌన్సిలరు చిన్న పద్మలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కౌన్సిలర్లను ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్ఎస్‌కి వెళ్లిన మేము ప్రజలకు సరైన పాలన, అభివృద్ధి చేయలేకపోయామని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనను చూసితిరిగి సొంత గూటికి చేరామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుచిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తోడేటి అశోక్‌రెడ్డి, నాయకులు చిన్న రాంరెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, పవన్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సంతుయాదవ్, ఆయా వార్డు ప్రజలు ఉన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

● వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



నేరస్థులకు యొక్క వివరాలు తెలుపుతున్న జిల్లా ఎస్పీ రక్షిత

**వనపర్తి టౌన్, జనవరి30, ప్రభాతవార్త:** దొంగతనం కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల శిక్ష మరియు 1000/ జరిమానా, విధించారు అన్ని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలిపారు. పోలీస్ స్టేషన్ గోపాల్ పేట 1.కేసు నెంబర్ 21/ 2023 యు/సెక్షన్ 457,380 ఐపిసీ. కోర్టు కేసు నెంబర్ (సీసీ) 177/2023. ఈ సందర్భంగా వనపర్తి సిఐ మహేశ్వర్ రావు కేసు యొక్క వివరాలు తెలుపుతూ తేదీ : 08.02.2023 రోజున గోపాల్ పేట్ గ్రామానికి చెందిన వల్లేపు శ్రీనివాసులు తండ్రి రాములు ఇతను తన యొక్క సొంత కిరణం షాప్ దగ్గరికి వచ్చి చూడగా షాపు తాళాలు విరగొట్టబడి షాపులోనికి దొంగతనం జరిగినది. షాపులోకి వెళ్లి పరిశీలించగా షాపులో గల 15 వేల రూపాయలు మరియు నాలుగు నూనె డబ్బాలు మరియు 20 తులాల వెండి వస్తువులు ఒక టీవీ మరియు కొన్ని వస్తువులు దొంగలించబడినాయి అని ఫిర్యాదు చేసినాడు ఇట్టి ఫిర్యాదు క్రైం నెంబర్ 21/2023 యు/సెక్షన్ 457,380 ఐపిసీగా అప్పటిఎస్ఐ శ్రీనివాసులుగౌడ్ ఎఫ్ఐఆర్ చెయ్యగా, ఎస్సై మల్లేష్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి ఇట్టి దొంగతనం కేసులో పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల వెంకటేష్ తండ్రి నిరంజన్ పైన చార్జ్ షీట్ కోర్టులో వేయడమైనది అప్పటినుండి వనపర్తి జిల్లా సెకండ్ అడిషనల్ కోర్టులో ఈ కేసు నడుస్తుంది 10 సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత మరియు కోర్టు కానిస్టేబుల్ రమేష్ సాక్షులను జడ్జి ముందర ప్రవేశ పెట్టి వాదోపవాదములు విన్న సెకండ్ అడిషనల్ జడ్జి జానకి కేసు నేరస్తునీ పై నేరము రుజువు కావడంతో నేరస్తునికి మూడు సంవత్సరాల శిక్ష విధిస్తూ మరియు వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగినది. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఐపిఎస్ ఆదేశానుసారం సీఐ వనపర్తి మరియు ఎస్సై గోపాలపేట్ సాక్షులను కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటీ వేట్ చేయడం జరిగింది. ఆ రోజు నుండి శిక్ష విధించే వరకు వనపర్తి సెకండ్ అడిషనల్ కోర్టు లో కేసు విచారణ జరిగింది. మంగళవారం నాడు సెకండ్ అడిషనల్ జడ్జ్ వనపర్తి జానకీ ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తుని పై నేరం రుజువైన అందున నిందితునికి మూడు సంవత్సరాల శిక్ష మరియు వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగినది. నేరస్థులకు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత, తన వాదనలు వినిపించారు. కోర్టు కానిస్టేబుళ్ల రమేష్ కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ సహకరించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీరక్షిత కే మూర్తి, ఐపిఎస్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను మరియు ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## మద్యపాన నిషేధం చేయాలని వినతి



**బిజినపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:** వట్టెం గ్రామంలో మద్యపాన నిషేధం చేయాలని కోరుతూ అభ్యుదయ హిందూ సేవా సమితి నాయకులు గ్రామ పంచాయతీలో మంగళవారం వినతి పత్రం అందించారు. గ్రామంలో అధికంగా బెల్టు షాపులు ఉండడం వల్ల బడి గుడి గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో యదేచ్ఛగా మద్యపానం సేవిస్తున్నారని వినతిలో పేర్కొన్నారు. గ్రామంలోని నిరుపేద ప్రజలు తమ కూలీ డబ్బులను సైతం బెల్ట్ షాపుల్లో తగలేస్తూ మద్యపానానికి బానిసలుగా మారుతున్నారని చెప్పారు. యువత మద్యానికి బానిసలుగా మారి పెడదోవన పడే అవకాశం ఉందని గ్రామస్తులను దృష్టిలో పెట్టుకొని బెల్టు షాపులను పూర్తిగా లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మద్య నిషేధంపై చర్యలు చేపట్టినట్లయితే భవిష్యత్తులో తమ సంఘం తరపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృత్‌రెడ్డి, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, వినోద్‌కుమార్, నరెందర్, సాయిబాబా, భగవత్‌గౌడ్, నరెందర్‌రెడ్డి, శ్రీశైలం, లోకనాథ్‌రెడ్డి, రామస్వామి, ఆనంద్, నరసప్ప, రామకృష్ణ, నర్సింహారెడ్డి, రాఘవేందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

## త్యాగానికి గుర్తుగా షహద్ దివస్

**బిజినేపల్లి, జనవరి30 ప్రభాతవార్త:** దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు త్యాగం చేసిన వారి త్యాగానికి గుర్తుగా దేశ వ్యాప్తంగా షహీద్ దివస్ జరుపుకుంటున్నారని ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. దేశంకోసం ప్రాణాలర్పించిన సమరయోధుల జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమరులైన స్వాతంత్ర్య సమరయోధులస్మారకార్థం రెండునిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణయ్య, ఎంపిఓ రాములునాయక్, గంధం వెంకటేష్, డా. గోపాల్, రామకృష్ణ, బాలరాజు, సుబ్రహ్మణ్యం, శివ పాల్గొన్నారు.

## పర్యావరణంపై అవగాహన సదస్సు

**మూసాపేట, జనవరి 30 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని వేముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సిజిఆర్) సంస్థ ప్రతినిధులతో పాఠశాల విద్యార్థులకు అవగహన సదస్సు నిర్వహించారు. సిజిఆర్ సంస్థ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత విద్యార్థుల దశనుండే పర్యావరణంపై అవగాహన ఉండి బాధ్యతాయుతంగా ఉంటూ సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్, సిజిఆర్ ఉపాధ్యాయుడు దానప్ప, శ్రీకాంత్, బాలరాజు, నాగరత్నం, జయమ్మ, పురుషోత్తం, విజయ్‌కుమార్, పల్లెర్ల రామ్మోహన్‌రావు, సంతోష్, గోపాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా అభ్యంతరాలను పరిష్కరించాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 30 ప్రభాతవార్త:** ఓటరు జాబితాపై వచ్చిన అన్ని అభ్యంతరాలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవినాయక్ ఆదేశించారు. మంగళవారం ఆయన ఓటరు నమోదుకై వచ్చిన కొత్త ఫారాలు, మార్పులు, చేర్పులు అలాగే అభ్యంతరాల పరిష్కారాలపై ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత అక్టోబర్ నాటికి కొత్తగా ఓటరు నమోదు, మార్పు చేర్పులకై 3 నియోజకవర్గాలలో కలిపి వచ్చిన ఫారాలలో ఇంకా కేవలం 49 ఫారాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, అందువల్ల మంగళవారం సాయంత్రం నాటికి వాటిని పరిష్కరించాలని సూచించారు. అనంతరం జనవరి 22 నాటికి వచ్చిన అభ్యంతరాలన్నింటిని తక్షణమే పరిష్కరించడంపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఈఆర్‌ఓలతో పాటు, ఏఈఆంఓలను ఆదేశించారు. అభ్యంతరాల పరిష్కారంపై ఈఆర్‌ఓలు మండలాల వారిగా సమీక్షించి అభ్యంతరాలను పరిష్కరించాలని అన్నారు. ఫొటో సిమిలర్ ఎంట్రీలు, డెమోగ్రాఫికల్ ఎంట్రీలు సైతం పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. మహబూబ్‌నగర్ ఈఆర్‌ఓ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జడ్చర్ల ఈఆర్వో, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, దేవరకద్ర ఈఆర్‌ఓ, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ అందరు ఏఈఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యలో ఎమ్మెల్యేలు

**నారాయణపేట ప్రతినిధి,జనవరి30 ప్రభాతవార్త :** ప్రజలతో మమేకమై రాష్ట్ర సచివాలయం ఆవరణలో సామాన్యుల మాది రిగా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్‌రెడ్డితో కలసి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,నారాయణపేటఎమ్మెల్యే పర్ణికరెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూ దన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి సచివాలయం బయట సాధారణ పౌరుల మాదిరిగా పండ్ల రసాలను స్వీకరించారు. బిఆర్‌ఎస్ నాయకుల మాదిరిగా కాకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసమే పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారా నికై పనిచేస్తూనే నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై పాలకులంకాదు సేవకులుగా ఉంటామని మాటలోనే కాదు ఆచరణలో కూడా చూపిస్తున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన బూత్ యూత్ కమిటీ ఎన్నిక

**మూసాపేట,జనవరి 30 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ మండల కాంగ్రెస్‌పార్టీ యూత్ అధ్యక్షుడు సూదిరెడ్డి లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నూతన బూత్ యూత్ కమిటిలు ఏర్పాటు చేశారు. మూసాపేట గ్రామంలో 79వ బూత్ యూత్ అధ్యక్షుడిగా బల్లె నవీన్‌కుమార్, 80వ బూత్ అధ్యక్షుడిగా ఎండి తాజుద్దీన్, 81వ బూత్ యూత్ అధ్యక్షుడిగా ఎండి ఖలీల్, అచ్చాయిపల్లి గ్రామంలో 76వ బూత్ యూత్ అధ్యక్షుడిగా బోడి మహేందర్‌ను ఎన్నుకున్నారు. జానంపేట గ్రామంలో 72వ బూత్ యూత్ అధ్యక్షుడిగా ఆనంద్, 73 బూత్ యూత్ అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి, 74వ బూత్ యూత్ అధ్యక్షుడిగా ఎంకె ప్రకాష్, 75వ బూత్ యూత్ అధ్యక్షుడిగా బి. ఉదయ్‌కుమార్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదిరెడ్డిలక్ష్మీకాంత్‌రెడ్డి, మూసాపేటగ్రామఉపసర్పంచ్‌తాజుద్దీన్, రాజేందం రెడ్డి,వెంకటేష్‌శెట్టి,శ్రవణ్,బోయరవి, మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ నిబంధనలకు అనుగుణంగా వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,జనవరి30 ప్రభాతవార్త:** లే అవుట్ నిబంధనలకు అనుగుణంగా వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు.మంగళవారం నారాయణపేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసుకున్న వెంచర్లను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లే అవుట్లు ఏర్పాటు చేసుకుని ఎలాంటిఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు. నిబంధనలకు లోబడి రియల్టర్లు వెంచర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవకే అంకితం

**కోయిల్‌కొండ,జనవరి30 ప్రభాతవార్త:** పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సేవలోనే కొనసాగుతాయని మండలంలోని వింజమూరు గ్రామ మాజీ సర్పంచ్, వ్యాపారవేత్త కుమ్మరి రాములు అన్నారు. మంగళవారం వింజమూరు గ్రామంలోని కుమ్మరి రాములు స్వగృహంలో మండలంలోని సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్‌లకు మండలంలోని కాంగ్రెస్, బిజెపి, టిఆర్‌ఎస్ పార్టీల మండల అధ్యక్ష,కార్యదర్శులకు, పార్టీలలోవివిధ హోదాలలో ఉన్న నేతలకు ఆయన పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పీటిసి సభ్యులు విజయభాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యాపారవేత్త అయిన కుమ్మరి రాములు సేవా భావంతో మండలంలోని సర్పంచ్‌లను, ఉపసర్పంచ్‌లను వివిధ పార్టీల నేతలను ఒక వేదికపైకి తీసుకురావడం అభినందనీయమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలు మెచ్చే ఇలాంటి మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన కుమ్మరి రాములుకు మనమంతా అండగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.కృష్ణ,ఖాజీపూర్‌సర్పంచ్‌కల్పనాబచ్చిరెడ్డి,వింజమూరు సర్పంచ్ నారాయణరెడ్డి,సర్పంచ్‌లుకరుణాకర్‌రెడ్డి,నారాయణయాదవ్, ఆంజనేయులు యాదవ్, రాములుయాదవ్, వింజమూరు గ్రామ మాజీ సర్పంచ్ డి. రాజు, బిజెపి మండలమాజీ అధ్యక్షుడువెంకట్రామిరెడ్డి, జిల్లాకాంగ్రెస్‌పార్టీ గిరిజనకార్యదర్శి ఎం.రాముడునాయక్, అంకిళ్ల సర్పంచ్ రజిత రవిందర్‌రెడ్డి, ఉబ్బడితండా సర్పంచ్ శాంతిభాయ్ హరీష్‌సింగ్, కనాయపల్లి సర్పంచ్ సత్తెమ్మ నాగయ్య, పారుపల్లిసర్పంచ్‌యాదయ్యయాదవ్,వివిధగ్రామాలసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## నాటు వైద్యం కోసం వచ్చి మహిళా అదృశ్యం

**వెల్దండ, జనవరి30 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి తండ్రితో కలిసి నాటు వైద్యం కోసం వచ్చి నాటు వైద్యం చేయించుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో బస్టాండ్ సమీపంలో అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఊర్కొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల అంజయ్య తన కుమార్తె మంజులను మిడ్జిల్ మండలం కొత్తూర్ గ్రామానికి ఇచ్చి వివాహం చేశారు. ఈ నెల 28న నాటు వైద్యం కోసం వెల్దండ మండల కేంద్రానికి తీసుకొచ్చి వైద్యం చేయించుకొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా దాహం వేస్తుందని కుమార్తె అడుగగా తండ్రి వాటర్ కోసం షాపు దగ్గరకు వెళ్లారు.తండ్రి తిరిగి వచ్చే చూసే సరికి కనిపించలేదు. ఎంత వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. ఈ సంఘటనపై మంగళవారం వెల్దండ పోలీస స్టేషన్‌లో మాడ్గుల అంజయ్య ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీసీ కెమెరాలు ప్రారంభం

**వెల్దండ, జనవరి30 ప్రభాతవార్త:** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అంజ్యానాయక్, సీఐ సోమనర్సయ్యలతో కలిసి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల నిత్యం గ్రామాన్ని పర్యవేక్షిస్తాయని, ఒక సీసీ కెమెరాల వల్ల అసాంఘీక కార్యక్రమాలతోదొంగల బెడదను నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, పంచాయతీ కార్యదర్శి హరితరాణి, శ్రీనునాయక్, తారాసింగ్, సుభాష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులుగా నాగభూషణం

**వెల్దండ, జనవరి30 ప్రభాతవార్త:** టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నికల పరిశీలకులు జిల్లా అధ్యక్షులు కృష్ణ, చిన్నయ్య, ఎంఈఓ శంకర్ నాయక్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షులుగానాగభూషణం, ప్రధానకార్యదర్శిగా రవి,కోశాధికారిగా వెంకటయ్య, ఉపాధ్యక్షురాలుగా అలివేలు, ఆనంద్, గౌరవ అధ్యక్షులుగా యాదగిరి, సలహాదారులుగాచంద్రశేఖర్, వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించి టీఎస్ యూటీఎఫ్ సభ్యులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రస్మా కరస్పాండెంట్ల ప్రత్యేక సమావేశం నేడు

**భూత్పూర్,జనవరి 30,ప్రభాతవార్త:** తెలంగాణ రికగ్నైజ్‌డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లా కరస్పాండెంట్ల ప్రత్యేక సమావేశం బుధవారంసాయంత్రం నాలుగున్నర గంటలకు జిల్లా కేంద్రంలోని పాతబ స్టాండ్ మోనప్పగుట్టలో ఉన్న జ్ఞాన భారతీ హైస్కూల్‌లో ఉంటుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తెలిపారు.సమావేశంలో త్వరలో జరిగే జిల్లా కమిటీ ఎన్నికపైప్రధానంగాఅందరికరస్పాండెంట్‌మిత్రులతో చర్చఉంటుందని, జిల్లాలోని ట్రస్మా కరస్పాండెంట్లువిధిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నతంగా రాణిస్తారు

### -కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జనవరి30 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నతంగా రాణిస్తారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో చదివిన వారుఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారన్నారు. లక్ష్య సాధనతో విద్యార్థులు చదవాలని ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనుభవంతో ఎక్కడపాఠశాల, కళాశాలలో కార్యక్రమం ఉన్న తనకు తోచిన సలహాలు, సూచనలు అందించాలనే తపనతో ఎన్నో కార్యక్రమాలు ఉన్న వాటిని పక్కన పెట్టి నేడు మీ కళాశాలకు వచ్చానని విద్యార్థులకు సూచించారు. కళాశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కళాశాలలో విద్యార్థుల ఫలితాలు సంతృప్తికరంగా ఉండటంతో అధ్యాపక బృందాన్ని అభినందించారు. కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం అధ్యాపక బృందం ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం సదానందంగౌడ్, సామలరాజేష్, శ్రీనివాస్, బాల్‌రాజు, నాయకులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్,రాంరెడ్డి, షాన్‌వాజ్‌ఖాన్, సంజీవ్‌కుమార్‌యాదవ్; రమాకాంత్‌రెడ్డి, సంతు తదితరులు ఉన్నారు.

## పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

### -జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి,సర్పంచ్‌లుఅనిత నాగోజీ,విజయమ్మ, నాయకులు తిరుపతిరెడ్డి, అబ్దుల్ సమీ, గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

**ఊర్కొండ, జనవరి 30 ప్రభాతవార్త:** పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామంలో పల్లె దవాఖానా, మండల కేంద్రంలో హైమాస్ట్ లైట్లు, గుడిగానిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, రాచాలపల్లి గ్రామంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనం,రైతువేధికలను ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకా రంతో మండలంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాన న్నారు. గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రబ్బానీ,

## బడ్జెట్ సమావేశంలో సాధారణ అంశాల ప్రస్తావన...

మొదటిపేజీ తరువాయి భాగం..

అందుకు సంబంధించిన వ్యారెంటీ, గ్యారెంటీలను ఎందుకు చూసుకోలేదని వ్యారెంటీ, గ్యారెంటీలను పరిశీలించి ఆ సంస్థ సంబంధించిన వారిపై చర్యలను తీసుకునేందుకు ఫిర్యాదు చేయాలన్నారు. రోడ్డు విస్తరణలో రూ 10 కోట్లకుపైగా పెండింగ్ పనులు ఉన్నాయని వాటి నిధులకు సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి కలెక్టర్‌తో చర్చించామని అందుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవని పనులు ఎప్పటిలాగే కొనసాగుతాయన్నారు.పనుల ఏర్పాటులోపార్టీలకు అతీతంగాసహకరించా లన్నారు. ప్రభుత్వం మారితే ఎలాంటి ఇబ్బంది ఉండదని చిన్న చిన్న మార్పులు మినహా పనులకు సంబంధించి మార్పులేవి పెద్దగా ఉండవన్నారు.

**అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు: కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్**

అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. మున్సిపాలిటి పన్నుల వసూల్లో గత ఏడాది 85 శాతం వరకు రాగా ఈ ఏడాది 24 శాతం రావడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. వారం రోజుల్లో పన్నుల వసూల్లో ఆదాయాన్ని పెంచాలని అందుకు సంబంధించిన రిపోర్టును ఇవ్వాలన్నారు. అదేవిధంగా తీర్మానం అయ్యి బిల్లులు చెల్లింపులు కాని బిల్లుల వివరాలు ఇవ్వాలని, శానిటేషన్ విభాగంలో ఎన్ని వాహనాలు ఉన్నాయి ఎన్నింటికి రిజిస్ట్రేషన్లు అయ్యాయని, ఎంతమంది శానిటేషన్ వర్కర్లు పని చేస్తున్నారు ఇలా మొత్తం శానిటేషన్ విభాగంకు సంబంధించిన ప్రతి రిపోర్టును వారంరోజుల్లో ఇవ్వాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని మంచినీటి సమస్య రాకుండా ఇప్పటికే మిషన్ భగీరథ అధికారులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని రాబోయే రెండు నెలల్లోసమస్యలను పరిష్కరించిమంచినీటికి ఇబ్బందులులేకుండా చేస్తామని హామి ఇచ్చారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహారెడ్డి,మున్సిపల్‌అధికారులు,కౌన్సిల్‌సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు

## గిరిజనులకు నీటి సౌకర్యం కల్పించాలి

**లింగాల,జనవరి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పద్మనపల్లిలో గిరిజన కాలనీలో నీటి తీవ్రత చాలా ఉందని, గిరిజనులకు నీటి వసతి కల్పించాలని ఐటిడిఎ అధ్యక్షులు సలేశ్వరం అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఐటిడిఎ అధ్యక్షులు సలేశ్వరం మాట్లాడుతూ వారం రోజుల నుండి త్రాగడానికి నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. చేతి పంపు, బోరు మోటారు కాలిపోయి వారం రోజులైనా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు వ్యవసాయ పొలాలకు వెళ్లి త్రాగడానికి నీళ్ల తెచ్చుకుంటూ కాలం గడుపుతున్నామని తెలిపారు. ఐటిడిఎ అధికారులు చొరవ చూపి బోరు మోటార్ బాగుచేసి నీటి ఎద్దడి నివారించాలని కోరారు.లేని ఎడల మన్ననూరు ఐటిడిఎ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పాలమూరు న్యాయ యాత్ర..

మొదటిపేజీ తరువాయి భాగం..

కోసం చేట్టాల్సిన వివిధ అంశాలపై చర్చిస్తారు. ఆయా వర్గాల నుంచి నిర్మాణాత్మక సూచనలు సలహాలు స్వీకరిస్తారు. ఆ తర్వాత ఆయా నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారు. ప్రతి రోజు పాదయాత్ర ఏ గ్రామంలో ముగుస్తుందో ఆ గ్రామంలోని ఓ సామాన్య కార్యకర్త ఇంట్లోబస చేయాలనినిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పాలమూరు పునర్జీవం కోసం పాలమూరు న్యాయ యాత్ర పేరుతో 7 నియోజకవర్గాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల తోడుగా చల్లా వంశీ చంద్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చల్లా అభిమానులు పాల్గొననున్నారు.



**పాలమూరు పునర్జీవం కోసం యాత్ర: చల్లా వంశీచంద్‌రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు...**గత తొమ్మిదేండ్లలో పాలమూరు నిర్లక్ష్యానికి, అన్యాయానికి గురైంది.కాంగ్రెస్ హయాంలో చేపట్టిన కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులే నేటికిఉన్నాయి.బీఆర్‌ఎస్ హయాంలో చేసింది ఏమీ లేదు. ఇప్పుడు పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాడు. సీఎం సంపూర్ణ సహ కారంతో మహబూబ్‌నగర్‌పార్లమెంట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసు కుంటాం.సాగునీటి కల్పన,ఉద్యోగం, ఉపాధి కల్పన, పరిశ్రమల ఏర్పాటు,మెరుగైన రవాణా రోడ్డు. రైల్వేలు ఏర్పాటు చేసుకుం టాం. ఎక్కడెక్కడఏం చేయాలనేఅధ్యయం చేసేందుకుయాత్రలోసూచనలు సలహాలు తీసుకుంటాం.లోక్‌సభ ఎన్నికలకుముందే మేనిఫెస్టో విడుదల చేస్తాం. ప్రజలఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేస్తాం.

## మంగనూరులో కుష్టువ్యాధి నివారణ ప్రతిజ్ఞ

**బిజినేపల్లి,జనవరి 30 ప్రభాతవార్త :** మంగనూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వర్గీయ మహాత్మాగాంధి వర్ధంతి కార్యక్రమాన్ని పూలమాలలు వేసి, అమరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైద్య సిబ్బందిచే కుష్టువ్యాధి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కొత్తకోట రంగమ్మ మాట్లాడుతూ అమరులను స్మృతిస్తూ వారి త్యాగ ఫలాలే నేటి స్వాతంత్రము అని,సమాజ సేవలో అమరులను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కోరారు. ఆరోగ్య కార్యకర్త యాదగిరి మాట్లాడుతూ కుష్టు, లెప్రసి వ్యాధి లక్షణాలు వివరించారు. గ్రామంలో ఎవరైనా స్పర్శ లేని మచ్చులు, నరాల, చర్మ వ్యాధిగ్రస్తులను, ఇతర లక్షణాలు ఉంటే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్నగళ్ల రామకృష్ణ, కార్యదర్శి విమల, ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రెడ్డి, ఆరోగ్య సూపర్‌వైజర్ సరళ, ఆరోగ్య సిబ్బంది పద్మ, జ్యోతి, టి. యాదగిరి, సిబ్బంది ఖతాల్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గట్టు మండల విద్యాభివృద్ధిపై తీర్మానం




**ధరూర్ జనవరి30 ప్రభాతవార్త:** గట్టు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ విజయ్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ మూడు నెలల ప్రగతి నివేదికను తెలిపారు. వ్యవసాయ తాగునీరు ఐసిడిఎస్. రెవెన్యూ,మహిళ సంస్థ ఉపాధి హామీ పథ కాలపై పూర్తిస్థాయిలో చర్చించారు. సభలో ఉపాధి హామీ పథకం బిల్లులు రాలేదని సర్పంచులందరూ సభ దృష్టికి తీసుకువచ్చారు. బిల్లులు రాకపోవడానికి కారణాలపై ఎంపీపీ ఏపీఓను, ఎంపీడీవోను వివరణ కోరగా త్వరలోనే వారికి బిల్లులు వచ్చే విధంగా ఆన్‌లైన్ చేయడం జరిగిందని త్వరలోనే వారికి బిల్లులు వస్తాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. తదనంతరం సభలో మండల విద్యావ్యవస్థపై అక్షరాస్యతను ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమం పై ప్రత్యేక నివేదికను తయారుచేసి సభ ముందుంచి చర్చించి ఆమోదించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎంపీపీ తెలిపారు. సంపూర్ణ అక్షరాస్యత పై తీర్మానం గట్టు మండలంలో సంపూర్ణ అక్షరాస్యతశాతాన్నిపెంచేందుకుజరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అందరూ కూడా మండల విద్యవ్యవస్థ అభివృద్ధిపై ఒక సమగ్ర ప్రణాళికను తయారుచేసి సభ ముందు ఉంచడం జరిగింది. దానిపై పూర్తిస్థాయిలోచర్చించినఅనంతరం ఎంపిటిసి సభ్యులు, ఎంపీపీ పూర్తిస్థాయిలో చర్చించి ఈ సభలో మన గట్టు మండలానికి కావలసిన విద్యావ్యవస్థ అభివృద్ధి చెందుటకు 100 కు 100 శాతం ముందుకు తీసుకెళ్లాలని కాన్సెప్టుతో ఇక్కడ విద్యలో వెనుకబాటు గల కారణాలను అన్నింటిని కూడా స్వయంగా మండల ప్రజాప్రతినిధిగా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రతిపాఠశాలను ఆ గ్రామంలో అన్ని పరిస్థితులను భౌగోళిక, సాంఘీక ఆర్థిక స్థితిగతులను అన్నింటిని కూడా అధ్యయనం చేసిన మీదట ఈ మండలానికి కావలసిన వనరులపై ఒక నివేదికను మండల సభలో చర్చించడం జరిగింది.

## జంతువుల సంరక్షణకు అందరూ కృషి చేయాలి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** జంతువుల సంరక్షణ మనందరి బాధ్యత అని నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్‌లో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో పశుసంవర్ధక శాఖకు సంబంధించిన జంతు సంరక్షణ పోస్టర్‌ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంతువుల సంరక్షణతో పాటు వాటిని హాని కలిగించకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జంతువుల ఆరోగ్య సమ స్యల పట్ల రైతులకు పశుసంవర్ధక శాఖ అధికారులు అవగాహన కల్పిం చాలని ఆమె కోరారు. ప్రభుత్వం అందించే పథకాలను వారి జీవనో పాధికి అభివృద్ధి చెందే విధంగాఉపయోగించుకోవాలని తెలిపారు.అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ జంతువుల పట్ల ప్రతి ఒక్కరు సానుభూతి ప్రేమానురాగాలను పంచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్, జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీసింగ్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ బీటెక్ విద్యార్థి మృతి

### - అవయవదానం చేసిన కుటుంబ సభ్యులు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన బీటెక్ విద్యార్థి చిదిరే సాయితేజ (19) హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ చదువుతున్న నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయుడు సతీష్‌కుమార్ పెద్ద కుమారుడు కళాశాల నుంచి ద్విచక్ర వాహనంపై హస్టల్‌కు వెళ్తున్న క్రమంలో ఈ నెల 26న ఇబ్రహీంపట్నం వద్ద మరో ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తలకు తీవ్రమైన గాయాలు కావడంతో యశోద ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందిన సాయితేజ అవయవాలను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి దానం చేశారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అశ్రునయనాల మధ్య సాయితేజ అంత్యక్రియలు నిర్వహించారు. చిన్న వయస్సులో అవయవదానంతో పలువురి ప్రాణాలు కాపాడటానికి సహకరించిన కుటుంబ సభ్యులను ప్రతి ఒక్కరు అభినందించారు. కుమారుడు కోల్పోయిన బాధలో సైతం అవయవదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొవాలని పలువురు సామాజికవేత్తలు అభిప్రాయపడ్డారు. అవయవదానం అనంతరం ఆసుపత్రిలో సాయితేజ మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**బిజినేపల్లి,జనవరి 30 ప్రభాతవార్త:** పాలెంలోని హజరత్ సయ్యద్ హబీబుల్ హక్ ఖాద్రి రహ్మతులల్లె దర్గాలో ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని దర్గా కమిటి సభ్యులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. దర్గా నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమీలొద్దిన్, జహంగీర్ ముస్తాక్, సుల్తాన్ మహ్మద్ రఫీ, రాహుల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి



**గద్వాల ప్రతినిధి,జనవరి 30 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం గద్వాల పట్టణంలోని గాంధిచౌక్‌లోని మహాత్మాగాంధి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పట్టణ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహాత్మాగాంధి సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకుస్వేచ స్వాతంత్రాలుఅందించిన మనజాతిపిత మహాత్మగాంధి, ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మధుసూదన్‌బాబు,ఇసాక్, భాస్కర్‌యాదవ్,ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్, పులిపాటి వెంకటేష్, గోల్డ్ మహిమూద్, వెంకటస్వామిగౌడ్, ఎక్బాల్, కౌసర్‌బేగ్, అచ్చన్నగౌడ్,సురేష్,ఆనంద్, నాగరాజు,నరసింహులు, మోహన్, గోపాల్,ఆంజనేయులు,శ్రీకాంత్‌రెడ్డి,రాము ఉన్నారు.

**గద్వాలలో:** దేశంకోసం ప్రాణాలర్పించి అమరులైన అమరవీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి 30న అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా 2 నిమిషాలు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు రెండు నిమిషాలు మౌనం పాటించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశం హాలులో జిల్లా అధికారులందరితో కలిసి స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసి అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగాపెట్టి త్యాగం చేసి అమరులుగా నిలిచారని వారి త్యాగాలను గుర్తిస్తూ భావితరాలకు తెలియజేయడం మనబాధ్యత అన్నారు.కార్యక్రమంలోఅదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏఓబద్రప్ప,కలెక్టరేట్‌సిబ్బంది, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఇటిక్యాల జనవరి30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోదండపురం స్టేజిలో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎర్రవల్లి సర్పంచు జోగులరవి,ధర్మవరం సర్పంచుమధు నాయుడు, పుల్లారెడ్డి, నరసింహ నాయుడు, తదితరులు ఉన్నారు.

**బిజినేపల్లి,జనవరి30 ప్రభాతవార్త:** అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని ఎంపిపి పుప్పాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మహాత్ముడి 76వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వజన హితం ఆ మతం అంటరానితనాన్ని అంత: కలహాలను అంతం చేసేందుకు నా ఆయువు అంకితం అంటూ జాతిపిత మహాత్మాగాంధీ సందేశం ఇచ్చారని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గంధం వెంకటేష్ అన్నారు. రిటైర్డ్ డిఎం అండ్‌హెచ్‌ఓ. పాపశెట్టి గోపాల్ మాట్లాడుతూ నిత్యం అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు అని, అదే మార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడుగా కొనియాడారు. అన్ని గ్రామ పంచాయతీల్లో జాతిపిత మహాత్మాగాంధి వర్ధంతి వేడుకల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజినేపల్లిలో శివకుమార్ శివగణేష్, రాజమౌళి, సుబ్రహ్మణ్యం, బాల్‌రాజ్, రమేష్, కరుణాకర్, రామకృష్ణ, చంద్రశేఖర్, శ్రీనివాస్, బోనాసి రామకృష్ణ, రమేష్, సర్పంచ్ గోవిందు, లావణ్య నాగరాజు,ఉపసర్పంచ్ రాములు, పంచాయతీ కార్యదర్శి బీరయ్య, వార్డు సభ్యుడు పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.



**కల్వకుర్తి, జనవరి 30, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ సిద్ధాంతాలు నేటి విద్యార్థులకు ఎంతో అవసరమని రెయిన్‌బో స్టార్స్ ప్లే స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సైదా ఆరీబా తన్వీర్ అన్నారు. మహాత్మాగాంధీ 76వ వర్థంతి సందర్భంగా రెయిన్‌బో స్టార్స్ ప్లే స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సైదా ఆరీబా తన్వీర్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మహాత్ముల సేవలు మరువలేనివని, నేటి సమాజంలో కూడా గాంధీ యొక్క సిద్ధాంతాలు యువతకు, విద్యార్థులకు ఎంతో ఆచరణీయమని అవి పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

**వెల్దండ, జనవరి 30 ప్రభాతవార్త:** సత్య, అహింస మార్గాలే జాతిపిత ఆయుధాలని వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో నెలకొల్పిన మహాత్మాగాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాలను అందించారు. గాంధీజీ సిద్ధాంతాలు, ఆచరణలు నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మహాత్ముడి పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికిరణ్, పంచాయతీ కార్యదర్శి గిరి, నాయకులు నారాయణనాయక్, వార్డు సభ్యులు నారాయణరెడ్డి, యాదగిరి, చందు, రాము, జంగిలి యాదగిరి, సమీర్ అహ్మద్ షేక్ బాబా,ఆర్యవైశ్య నాయకులు పూరి వజ్రలింగం, జూలూరి కుమారస్వామి, పూరి శివకుమార్, శ్రీనివాసులు, సంతోష్, సైదులు, కిరణ్ తదితరులు ఉన్నారు.

**బిజినేపల్లి,జనవరి 30 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ భారత స్వాతంత్ర ఉద్యమంలో అహింసాత్మకంగా పోరాడిన వ్యక్తి మహాత్మాగాంధీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ అన్నారు. గంగారం ఉన్నత పాఠశాలలో జాతిపిత మహాత్మాగాంధి 76వ వర్ధంతి నిర్వహించారు. ఉపాధ్యాయులు రత్నశేఖర్, రాజప్ప, యాకూబ్‌అలీ,కురుమయ్య,రమాదేవి, ఇందుమతి, ఊర్మిళ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎంపి మంద జగన్నాథ్

**ఇటిక్యాల,జనవరి 30 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి మాజీ ఎంపి మంద జగన్నాథం క్యాబినెట్ మంత్రి పదవిని వదులుకుని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేయడం జరిగిందని, పార్టీ ఇచ్చిన హామీ మేరకు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుండి టికెట్ తనకే కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరడంతో సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మాజీ ఎంపి మంద జగన్నాథం తెలిపారు.